# పత్రికా ప్రకటన

**తేది: 19.08.2017**

## ప్రపంచ స్థాయి పోలీస్ క్రీడల్లో పతకాలు సాధించి ప్రతిభ చూపిన పోలీస్ స్విమ్మర్ తులసీ చైతన్యకు అభినందనలు

ది. 6.8.17 నుండి ది. 17.8.17 వరకు యునైటెడ్ స్టేట్స్ ఆఫ్ ఆమెరికా నందు లాస్‌ఏంజిల్స్‌లో జరిగిన ప్రపంచ స్థాయి క్రీడా పోటీలు–2017లో పాల్గొని ఒక బంగారు పతకంతో పాటు ఆరు వెండి పతకాలు, ఒక కాంస్య పతకాన్ని సాధించి అంతర్జాతీయ స్థాయిలలో విజయాలు సాధించి, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంతో పాటు విజయవాడ పోలీస్ శాఖ గౌరవ ప్రతిష్ఠలు ఇనుమడింప చేసేలా గుర్తింపు తెచ్చిన విజయవాడ హెడ్‌కానిస్టేబుల్ శ్రీ మోతుకూరి తులసీ చైతన్య (హెచ్.సి. నెం. 2410)ను మరియు విజయాలు సాధించడంలో తోడ్పాటును అందించి ప్రోత్సహించిన అతని కుటుంబ సభ్యులను నగర పోలీస్ కమీషనర్ శ్రీ డి.గౌతం సవాంగ్ ఐపిఎస్ గారు ది. 19.8.17న అభినందించడం జరిగింది.

యునైటెడ్ స్టేట్స్ ఆఫ్ ఆమెరికా నందు లాస్‌ఏంజిల్స్‌లో జరిగిన ప్రపంచ స్థాయి క్రీడా పోటీల్లో మొత్తం 76 దేశాల నుండి సుమారు 10 వేల మంది క్రీడాకారులు వివిధ విభాగాల్లో పాల్గొన్నారు. స్విమ్మింగ్ విభాగం పోటీల్లో పాల్గొన్న శ్రీ తులసీ చైతన్య కృషి, దీక్ష మరియు పట్టుదలతో తనదైన శైలిలో ప్రతిభ చూపి పతకాలు సాధించడం జరిగింది.

### లాస్‌ఏంజిల్స్‌లో తులసీ చైతన్య సాధించిన పతకాల వివరాలు :

| | | | |
|---|---|---|---|
| 1) | 200 మీ. ఇండివీజ్యువల్ మిడ్‌లే | – | బంగారు పతకం |
| 2) | 400 మీ. ఫ్రీస్టైల్ | – | వెండి పతకం |
| 3) | 800 మీ. ఫ్రీ స్టైల్ | – | వెండి పతకం |
| 4) | 1500 మీ. ఫ్రీస్టైల్ | – | వెండి పతకం |
| 5) | 4×50 మీ. ఫ్రీస్టైల్ రిలే (బృందం) | – | వెండి పతకం |
| 6) | 4×50 మీ. మిడ్‌లే రిలే (బృందం) | – | వెండి పతకం |
| 7) | 3.2 కి.మీ. ఓపెన్ వాటర్ | – | వెండి పతకం |
| 8) | 100 మీ. బ్యాక్ స్ట్రోక్ | – | కాంస్య పతకం |

విజయవాడ నగర పోలీస్ కమీషనరేట్ సిటీ స్పెషల్ బ్రాంచ్ నందు హెడ్‌కానిస్టేబుల్‌గా విధులు నిర్వహిస్తున్న శ్రీ రామకృష్ణారావు కుమారుడు తులసీ చైతన్య 2012 సం॥లో విజయవాడ పోలీస్ శాఖలో కానిస్టేబుల్‌గా చేరడం జరిగింది. మొదటి నుండి స్విమింగ్ పట్ల ఆసక్తి ఉన్న చైతన్య సిమ్మింగ్‌లో తన ప్రతిభను ప్రదర్శించి విజయాలు సాధించడం ద్వారా పలువురు పోలీసు ఉన్నతాధికారుల ప్రసంశలు అందుకున్నాడు.

ఈ నేపథ్యంలో విజయవాడ నగర పోలీస్ శాఖతో పాటు రాష్ట్ర పోలీస్ శాఖ గౌరవ ప్రతిష్టలు ఇనుమడింప చేసేలా స్విమింగ్ పోటీల్లో పతకాలు సాధించినందుకు ఈ సందర్భంగా చైతన్యను విజయవాడ నగర పోలీస్ కమీషనర్ శ్రీ డి.గౌతం సవాంగ్ ఐపిఎస్ గారు అభినందించి, మున్ముందు ఇదేస్ఫూర్తిని ప్రదర్శించి స్విమ్మింగ్ పోటీల్లో రాణించి దేశానికి, రాష్ట్రానికి మరియు విజయవాడ నగరానికి మంచి పేరు ప్రతిష్టలు తీసుకురావాలని ఆకాంక్షించారు.

-- xx --